

2 లో..


# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 18 ఆగష్టు 2023 8 పేజీలు


## ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న

# బీఆర్ఎస్ ప్రభుత్వం



హైదరాబాద్ చుట్టుపక్కల 5800 ఎకరాల పేదల భూమి లాక్కున్నారు

బిఆర్ఎస్ ప్రభుత్వం భూముల బ్రోకర్‌గా మారింది

- మాస్టర్ ప్లాన్ పేరుతో రైతుల భూములు బలవంతంగా లాక్కుంటున్నారు
- బిజేపి ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

నిర్మల్ పట్టణం కేంద్రంలో నిర్మల్ మున్సిపాలిటీ నూతన మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని, జీవో 220 ను రద్దు చేయాలని డిమాండన చేస్తూ బీజేపీ నేత, మాజీ, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చేస్తున్న ఆమరణ దీక్ష కార్యక్రమానికి మద్దతు తెలిపేందుకు హాజరైన బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఎమ్మెలేనయ అటల రాజేందర్ మాట్లాడుతూ కేసిఆర్ రోజుకో కొత్త అవతారం ఎత్తుతున్నాడు భూములు అమ్ముకొనొ బ్రోకర్‌గా మారారని ప్రజలు అనుకుంటున్నారని జోన్ కన్వరస్ట చేయ్యడం అసైన్డ్ భూములు లాక్కోవడం పరిశ్రమల పేరుతో భూములు సేకరించడానికి కంకణం కట్టుకున్నాడని, కేసిఆర్ భూములను పేదవారి అదీనంలో లేకుండా చేస్తున్నాడన్నారు.

2లో...

## భయాందోళనలో ప్రజలు

# నిర్మల్ జిల్లాలో చిరుతల సంచారం



వివరాలు 2 లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

నిర్మల్ జిల్లా కొమ్ముగుట్ట ప్రాంతంలో బుధవారం రాత్రి తొమ్మిది గంటల పమయంలో చిరుతపులుల సంచారం స్థానిక ప్రజల్లో కలకం రేపుతుంది. అటవీ ప్రాంతాన్ని వదిలి జనవాసాల్లోకి వస్తున్న చిరుతలను ప్రత్యక్షంగా గమనించిన గాంధీ చౌక్, బంగల్ పేట్, విశ్వనాథ్‌పెట్, పాతబస్తీ ప్రజలు తీవ్రబయాందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికారులు చిరుతల సంచారాన్ని ధ్రువీకరించారు. మైకుల ద్వారా సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తూ అప్రమత్తంగా చేస్తున్నారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. ప్రజలేవ్వరు అటువైపు వెళ్లకూడదని, పశువులను కూడా ఆ వైపుకు పంపకూడదని, రాత్రి వేళల్లో ఒంటరిగా వెళ్లకూడదని ప్రజలకు తగు సూచనలు చేస్తున్నారు. ఇప్పటి వరకు చిరుతల వల్ల ఎలాంటి హానీ సంభవించలేదు, అటవీ శాఖ అధికారులు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసకుంటున్నారు.

## ఉపాధ్యాయులు నిబద్ధతతో...

# పనిచేయాలి

జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



2లో...

నిర్మల్, ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ కార్నాటి వరుణ్‌రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎ.రవీంధర్‌రెడ్డితో కలిసి అందరూ ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో గురువారం రోజు నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మన ఊరు మనబడి పనుల ప్రగతి, అకాడమిక్ క్యాలెండర్‌లో విద్యా కార్యక్రమాల గురించి వివరంగా సమీక్షా సమావేశం నిర్వహించారు.

## భూసేకరణ పనులు పకడ్బంధీగా...

# నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్



వివరాలు 2 లో..

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి సంస్థ పరిధిలోని శ్రీరాంపూర్ మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలలో భూసేకరణ పనులు పకబ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్,పా)బలరాంతో కలిసి సింగరేణి అధికారులతో భూసేకరణ సంబంధిత అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ భూసేకరణ పనులు ఎలాంటి అవకతవకలు లేకుండా ...

## స్పష్టమైన ఓటరు జాబితా

# రూపొందించుకోవాలి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



2లో...

జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :

పారదర్శకంగా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, డీఆర్ఓ

# ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న బీఆర్ఎస్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

**మొదటి పేజి తరువాయి :**

**-ధరణితో తిరోగమనం....**

భూప్రక్షాలన, ధరణి తీసుకువచ్చి వేల ఎకరాల గుర్తింపు లేని భూములను కేసీఆర్ బినామీ పేర్లకు మార్చుకున్నారు. లక్షల కోట్ల భూ కుంభకోణానికి తెరలేపారని తెలిపారు. భూ సమస్యలపై లక్షల్లో అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. నిర్మల్ పురాతన పట్టణం ఎన్నో ఏళ్ల కందనే సోఫీ నగర్ ప్రాతంతాన్ని ఇండస్ట్రీయ్ జోన్‌గా ప్రకటించారు. ఇప్పుడు అక్కడ పరిశ్రమలు మూతపడడంతో ఆ భూములు అమ్ముకోలేరు. అని వారిని భయపెట్టి మంత్రి అనుచరులు అతి తక్కువ ధరకు కొనుగొలు చేశారు. భూములు వారి చేతుల్లోకి వచ్చిన తర్వాత ఆ ప్రాంతాన్ని నివాస, వాణిజ్య ప్రాంతాలుగా మార్చారు. హరిత ప్రాంతాలుగా ఉన్న మంజులపూర్, తల్వేద గ్రామాలను వాణిజ్య ప్రాంతాలుగా మార్చి మట్టిని నమ్ముకొని బతుకుతున్న రైతుల కళ్ళలో మట్టి కొట్టారన్నారు. రైతుల కళ్లలో మట్టి కొట్టే అధికారం ఎవరు ఇచ్చారని మహేశ్వర్ రెడ్డి నిరాహార దీక్ష చేస్తున్నారు, మేము అభివృద్ధికి వ్యతిరేకం కదాఉ, రింగ్ ర ఓడ్డు ఎటు వస్తుందో తెలుసుకొని రైతుల దగ్గర ముందే తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసం చేసి బిఆర్ఎస్ నాయకులు



బాగుపడుతున్నారు. హరిత పరిరక్షణ ప్రాంతలో ఉన్న భూములను మార్చి కోట్లు సంపాదిస్తున్నారు. మాస్టర్ ప్లాన్ పేరిట రైతుల భూములు లాక్కుంటు న్నారు. ప్రభుత్వం నాయకులు ఉన్నది ప్రజలకు న్యాయం చెయ్యడానికి కానీ వారిని మోసం చేయడానికి కాదని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్నా మహేశ్వర్ రెడ్డిని బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు ఇబ్బంది పెడుతున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువచ్చేది ప్రతి పక్షాలు ప్రజలకు విశ్వాసం కలిగించేది మేము. కానీ కేసిఆర్ మాత్రం చక్రవర్తిలాగా, నిజాం రాజులాగా వ్యవహరిస్తూ నేను యజమానిని ప్రజలు నా జీతగాళ్ల అన్నట్లు ప్రవర్తింస్తున్నారు. హైదరాబాద్ చుట్టూ 5800 ఎకరాలు పేదలకు ఇచ్చిన భూములు కేసిఆర్ లాక్కొన్నాడు. ఈ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా మిరిందని రోజు మీడియాలో వార్తలు వస్తున్నాయి. బడంగిపేటలో ఎన్నో ఏళ్ల క్రితం ఇచ్చిన భూములలో త్వరలో పెరగ డంతో 24 ఎకరాల భూమి లాక్కు న్నారు, ఒక్కో ఎకరం ఈ రోజు 20 కోట్ల విలువ చేస్తుందని అన్నారు. కేసిఆర్ మాటలు తియ్యగా ఉంటా యని చేతలు మాత్రం ఇబ్బంది పెడుతు న్నాయన్నారు. 2023 డిసెంబర్ వరకే మీకు అధికారం అప్పగించారు. నీకేం 40 ఏళ్లకు రాసి ఇవ్వలేదు, నువ్వేం నిజాం రాజువు కాదు. ముఖ్యమంత్రి జిల్లాకు వస్తే రెండు రోజుల ముందు కేటీఆర్ 2వస్తే 24 గంటల ముదు, మంత్రులు వస్తే పొద్దున్నే ప్రతిపక్షాల నేతలను అరెస్ట్ చెయ్యడం నిత్యం కార్యం అయింది, ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారు. నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారు. పౌరుల స్వేచ్చను, ప్రజాస్వామ్యాన్ని ఖీనీ చేస్తున్న ఈ ప్రభుత్వంను గద్దె దించేందుకు ప్రజలందరు ఐక్యం కావాలన్నారు. నిర్మల్ సంఘటన తెలంగాణ వ్యాప్తంగడా ప్రచారం చేస్తాం నిన్ను రైతులకి మొత్తం తెలంగాణ అండగా ఉంటుదని నిర్మల్ గడ్డ మీద నుండి ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను అన్నారు.

# నిర్మల్ జిల్లాలో చిరుతల సంచారం
# భయాందోళనలో ప్రజలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లా కొమ్ముగుట్ట ప్రాంతంలో బుధవారం రాత్రి తొమ్మిది గంటల పమయంలో చిరుతపులుల సంచారం స్థానిక ప్రజల్లో కలకం రేపుతుంది. అటవీ ప్రాంతాన్ని వదిలి జనవాసాల్లోకి వస్తున్న చిరుతలను ప్రత్యక్షంగా గమనించిన గాంధీ చౌక్, బంగల్ పేట్, విశ్వనాథ్‌పెట్, పాతబస్తీ ప్రజలు తీవ్రబయాందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికారులు చిరుతల సంచారాన్ని ధ్రువీకరించారు. మైకుల ద్వారా సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తూ అప్రమత్తంగా చేస్తున్నారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. ప్రజలేవ్వరు అటువైపు వెళ్లకూడదని, పశువులను కూడా ఆ వైపుకు పంపకూడదని, రాత్రి వేళల్లో ఒంటరిగా వెళ్లకూడదని ప్రజలకు తగు సూచనలు చేస్తున్నారు. ఇప్పటి వరకు చిరుతల వల్ల ఎలాంటి హానీ సంభవించలేదు, అటవీ శాఖ అధికారులు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసకుంటున్నారు.

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

**కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :**

**మొదటి పేజి తరువాయి :** డీఆర్ఓ సురేష్, కాగజ్‌నగర్ ఆర్‌డిఓ రాజేశ్వర్‌తో కలిసి రెండవ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం 2023 నిర్వహణపై తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంక్షేమ శాఖ సిబ్బంది, సీడిపిఓలు, మండల పంచాయతీ అధికారులు, బూత్ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో పేరు, చిరునామా మార్పులు, సవరణ, తొలగింపులు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈనెల 21 నుండి సెప్టెంబర్ 19 వరకు ఫారం 6,7,8ల ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, జనాభా నిష్పత్తి ప్రకారం 1000 మందికి కనీసం 700 మంది ఓటర్లుగా నమోదు అయి ఉండా లని, బూత్ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సూపర్ వైజర్లు ప్రతీ ఇంటింటికి తిరిగి ఓటరు సంబ ంధిత దరఖాస్తులు స్వీకరించి ప్రతీ రోజు నివేదికలు అందించాలని తెలిపారు. ఓటరు జాబితా రూప కల్పనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సంబ ంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, డిగ్రీ కళాశాలలో చదివే యువతీ యువకులు తమ



వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని దివ్యాంగ ఓటర్లు, సీనియర్ సిటిజన్ ఓటర్లను జాబితాలో ప్రత్యేకించి మార్కింగ్ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో ప్రజా ప్రతినిధులు పేర్లను సరిచూసుకోవాలని, రెవెన్యూ పంచాయతీ రాజ్‌శాఖలు సమన్వయంతో పనిచేసే వయసు అర్హత కలిగగిన యువతీ యువకుల వివరాలు ఓటరు జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో టామ్‌టామ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఉపాధి హామీ కూలీలు, స్వయం సహాయ సంఘాల సభ్యులతో అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని తెలిపారు. స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి సూచనలు సలహాలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం పోలింగ్ కేంద్రాలలో వసతుల ఏర్పాట్లపై పంచాయతీ , మిషన్ భగీరథ, విద్యుత్‌శాఖ అధికారులు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్షా నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలలో పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల భవనాల్లోర్యాంపులు, మూత్రశాలలు, మిషన్ భగీరథ పథకం కింద ప్రతీ పోలింగ్ కేంద్రానికి త్రాగునీటి సౌకర్యం కల్పించాలని విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ ఏర్పాట్లు పోలింగ్ కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### భూసేకరణ పనులు
# పకడ్బంధీగా నిర్వహించాలి

నస్పూర్, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** సింగరేణి సంస్థ పరిధిలోని శ్రీరాంపూర్ మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలలో భూసేకరణ పనులు పకబ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్,పా)బలరాంతో కలిసి సింగరేణి అధికారులతో భూసేకరణ సంబంధిత అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ భూసేకరణ పనులు ఎలాంటి అవకతవకలు లేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. సింగరేణి సంస్థ డైరెక్టర్(ఫైనాన్స్, పా) మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉపరితల గనులకు సంబంధించిన అన్ని పనులు అనుమతులు తీసుకుని భూసేకరణ కార్యక్రమం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మందమర్రి, ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి, మోహన్ రెడ్డి, జనరల్ మేనేజర్ (ఎస్టేట్) సురేషన, బెల్లంపల్లి ఏరియా ఇంచార్జీ జనరల్ మేనేజర్ నరేందర్, ఎస్టేట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు
# నిబద్ధతతో పనిచేయాలి

నిర్మల్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** జిల్లా కలెక్టర్ కార్నాటి వరుణ్‌రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎ.రవీంధర్‌రెడ్డితో కలిసి అందరూ ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో గురువారం రోజు నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మన ఊరు మనబడి పనుల ప్రగతి, అకాడమిక్ క్యాలెండర్‌లో విద్యా కార్యక్రమాల గురించి వివరంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీచర్స్ ఆర్ ఛేంజ్ మేకర్స్ కావున ఉపాధ్యాయులు తమ ప్రతిభతో విద్యలో విద్యార్థులలో గణనీయ మార్పులకు నాంది పలకాలని అన్నారు. ఈసందర్భంగా టీచర్స్ ఛేంజ్ మేకర్స్ అనే పోస్టర్‌ను విడుదల చేశారు. అలాగే అందరూ ఉపాధ్యాయులు ఖచ్చితంగా స్వంతంగా తయారుచేసిన టీచర్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించాలన్నారు. నిజ జీవిత సన్నివేశాలు అనుసంధానిస్తూ, కృత్యాధార బోధన, అభ్యాసనం నిర్వహించాలన్నారు. వర్క్‌బుక్స్ ఉపయోగించాలని, ఉపాధ్యాయులు ప్రతీ వర్క్ షీట్‌ను మూల్యాంకరం చేయాలని, విద్యార్థులు ప్రతీ తరగతిలో ప్రతీ పీరియడ్‌లో అంగ్లంలో భయం లేకుండా మాట్లాడేటట్లు తయారుచేయాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ కాంప్లెక్స్ పరిధిలో ప్రతీనెల జరిగే సమావేశాలలో విషయ సంబంధిత చర్చ నిర్వహించాలని, ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా రీడింగ్ కాంపెయిన్‌ను ఆగష్టు 15 నుంచి సెప్టెంబర్ 8 వరకు ప్రతీరోజు సమర్థ వంతంగా నిర్వహించాలన్నారు. విషయ ప్రణాళిక ప్రకార బోధన నిర్వహించాలని, విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో జరిగే అనేక పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించాలని, అలాగే పాఠశాలలో వివిధ పోటీలు నిర్వహించాలన్నారు. ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా తొలిమెట్టు ఉన్నతి లక్ష కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దీనికోసం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. తల్లితండ్రుల సమావేశాలు ప్రతీనెల మూడవ శనివారం నిర్వహిస్తూ, విద్యార్థుల ప్రగతి, పాఠశాల అభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేయాలని సూచించారు. మన ఊరు మనబడి పాఠశాలలు అన్ని పనులను త్వరలో పూర్తిచేయాలని, ఇంజనీరింగ్ అధికారులు పనుల పర్యవేక్షణ చేస్తూ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల ఈఈలు, ఏఈలు, సెక్టోరల్ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మాస్టర్‌ప్లాన్ రద్దయ్యే వరకు ఆమరణ దీక్ష ఆగదు

**- రైతులనోట్లో మట్టికొడుతున్న మంత్రిని, కేసీఆర్‌ను గద్దె దించేవరకు పోరాటం ఆగదు**

**- బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మెన్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్**

**- నేడు నిర్మల్ బంద్‌ను విజయవంతం చేయండి : ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



రైతుల నోట్లో మట్టికొడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని, సీఎం కేసీఆర్‌ను గద్దె దించే వరకు బీజేపీ పోరాటం ఆగదని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మెన్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం రోజు ఆయన నిర్మల్ పట్టణంలోని మహేశ్వర్‌రెడ్డి చేస్తున్న ఆమరణ దీక్షకు మద్దతుగా వచ్చారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కొత్తరూపం ఎత్తారని భూములు అమ్ముకుని బ్రోకర్‌గా మారారని ప్రజలు అనుకుంటున్నారని ఎద్దేవ చేశారు. అసైన్డ్‌భూములు లాక్కోవడం, పరిశ్రమల పేరుతో భూములు సేకరించడం, భూములు పేదవారి చేతిలో లేకుండా చేస్తున్నారని, భూప్రక్షాళనంటూ ధరణిని తీసుకువచ్చి వేల ఎకరాల గుర్తింపు లేని భూములను కేసీఆర్ బినామీ పేర్లకు మార్చుకున్నారని, లక్షల కోట్ల కుంభకోణం చేస్తున్నారన్నారు. నిర్మల్ పురాతన పట్టణం, ఎన్నో ఏళ్లకిందనే సోఫీనగర్ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ జోన్‌గా ప్రకటించారన్నారు. ఇప్పుడు అక్కడి పరిశ్రమలు మూతపడడంతో ఆ భూములు అమ్ముకోలేరు అని, వారిని భయపెట్టి మంత్రి అనుచరులు అతి తక్కువ ధరకు కొనుగోలుచేశారు. భూములు వారి చేతుల్లోకి వచ్చిన తర్వాత ఆ ప్రాంతాన్ని రెసిడెన్షియల్ కమర్షియల్ జోన్‌గా మార్చారాన్నరు. రైతుల నోట్లో మట్టికొట్టే అధికారం వారికి ఎవరు ఇచ్చారని, దీనిపై మహేశ్వర్‌రెడ్డి నిరాహారదీక్ష చేస్తున్నారన్నారు. మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, రింగురోడ్డు ఎటు వస్తుంది తెలుసుకుని రైతుల దగ్గర ముందే తక్కువ ధరకు భూములను కొనుక్కొని రైతులను మోసం చేసిన బీఆర్‌ఎస్ నాయకులు బాగుడపతున్నారన్నారు. ప్రభుత్వం దృష్టికిసమస్యలు తీసుకువచ్చేది ప్రతిపక్షాలే ప్రజలకు విశ్వాసం కలిగించేది మేము కానీ కేసీఆర్ మాత్రం చక్రవర్తిలాగా నిజాం సర్కార్ లాగా వ్యవహరిస్తూ నేను యజమానిని ప్రజలు జీతగాళ్ల అన్నట్లు ప్రవర్తిస్తు న్నారన్నారు. భూము లు కేసీఆర్ లాక్కోవడం, ఈ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా మారిందని రోజు వార్తలు వస్తున్నా యన్నారు. కేసీఆర్ మాటలు తియ్యగా ఉంటాయని, కానీ చేతలు ఇబ్బంది పెడతాయన్నారు. నిర్మల్‌లో పెద్ద పరిశ్రమలు వచ్చే అవకాశం లేదని, వచ్చినా కూడా పరిశ్రమలు పట్టుకునే వారు భూములు కొనుక్కుంటారు. మీరెందుకు మధ్యలో రైతుల మీద జలగల్లాగా పట్టిపీడిస్తారన్నారు. జిల్లాకు సీఎం వస్తే ముందు మంత్రులు వస్తే పొద్దున్నే ప్రతిపక్షాల నేతలను అరెస్ట్ చేయడం, నిత్యకార్యం అయిందన్నారు. నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారన్నారు. నిర్మల్ రైతులకు యావత్ తెలంగాణ అండగా ఉంటుందని, నిర్మల్ గడ్డమీద నుంచి ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**- నేడు నిర్మల్ బంద్‌కు పిలుపు...**

మాజీ ఎమ్మెల్యే బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి ఆమరణ నిరాహారదీక్షకు మద్దతుగా నేడు నిర్మల్ బంద్‌కు పిలుపునిచ్చిన బీజేపీ నేతలు. ప్రజలు, వ్యాపారస్తులు ఈ బంద్ కార్యక్రమానికి సహక రించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, రమాదేవి, రామారావు పటేల్, సామ రాజేశ్వర్‌రెడ్డి, చిట్యాల సుహాసిని రెడ్డి, మల్లి కార్జున్‌రెడ్డి, హరినాయక్, జానుబాయి, కార్యకర్తలు, మాస్టర్‌ప్లాన్ బాధిత రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో పలువురిని పరామర్శించిన హరినాయక్

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ఖానాపూర్ మండల కేంద్రంలో గురువారం రోజున ఎల్లాపూర్, నడింపల్లి, గోసంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాల సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ముందుకు సాగాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖానాపూర్ అసెంబ్లీ నాయకులు ఆజ్మీర హరినాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల అధ్యక్షులు టేకు ప్రకాష్, కడెం మండల అధ్యక్షులు ధర్మాజి కిష్టయ్య, దస్తురాబాద్ మండల అధ్యక్షులు కొడిమల లక్ష్మణ్, పెంబి మండలం అధ్యక్షులు తులాల సదాశివ్, మండల ప్రధాన కార్యదర్శి పెద్ది రమేష్, శక్తికేంద్ర ఇంచార్జి దాసరి రాజేశ్వర్, ఎత్తిరి పుల్లయ్య, బీజేవైఎం మండల జనరల్ సెక్రటరీ మండల చుక్కబొట్ల శంకర్, పోతిగంటి శేఖర్‌గౌడ్, జిల్లా నాయకులు కాలేరి రాజేందర్, ప్రవీణ్, చింటూ, సతీష్, చందు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారుల సర్వే నిర్వహించిన అధికారులు

*కడెం, ప్రభాతవార్త :*




సొంతస్థలం ఉండి సొంతింటి కలను నిజం చేసుకోలేని నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపిక సర్వేను నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతుంది. గురువారం కడెం మండలంలోని ధర్మాజిపేట్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శాంత ఆధ్వర్యంలో ఇటీవల గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న పత్రాలను వివరాలను మరోసారి పరిశీలిస్తూ పూర్తి వివరాలతో పాటు లబ్ధిదారుల సంతకాలను సేకరించారు. అలాగే సంబంధిత స్థలాన్ని కొలతలు తీసుకుని వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కారోబార్ చిన్న నర్సయ్య, సిబ్బంది నరేష్, గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా కేసులను పరిశీలించిన వైద్యాధికారులు

*కడెం, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కన్నాపూర్ కడెం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫైలేరియా లెప్రసి సర్వేను డబ్ల్యుహెచ్ఓ సెంట్రల్ టీం సభ్యురాలు విజయలక్ష్మి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయ గ్రామాల్లో పర్యటించి ఫైలేరియా కేసుల వివరాలను తెలుసుకున్నారు. సర్వేపట్ల, సంబంధిత వ్యాధిగ్రస్తులకు అందించే మెడిసిన్ పట్ల వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కడెం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శివకుమార్, ఆసుపత్రి సూపర్‌వైజర్లు, గోపాల్ నిర్మల ఎఎన్‌ఎం రాణి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త

## మెప్మాసిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పేస్కేల్ వర్తింపు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



గత 20 సంవత్సరాలుగా మెప్మాలో పనిచేస్తున్న సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆగష్టు 14న ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్ వర్తింపచేయడంపై సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వారి కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకి, రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మంత్రిని కలిసి మిఠాయిలు పంచి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పిడి మెప్మా డి.సుభాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ మంచిపని మా సిబ్బంది జీవితాలతో వెలుగులు నింపిందని ఇలాంటి ప్రభుత్వాలు చిరకాలం అధికారంలో ఉండాలని ఆకాంక్షించారు. గత 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న మెప్మా సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచిందని కొనియాడారు. సహకరించిన రాష్ట్ర మంత్రి కె.తారకరామారావుకి, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకి, ఎండి మెప్మా, రేరా చైర్మెన్‌గా ఉన్న డాక్టర్ సత్యనారాయణ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా మెప్మా సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ చేసిన ఎంపిపి మహిపాల్‌రెడ్డి

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండలం బీరవెల్లిలో గొర్రెలను గురువారం పంపిణీ చేశారు. మొత్తం 18 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్న 324 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువైద్యాధికారులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి మహిపాల్‌రెడ్డి, ఎఎంసి చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రవీంధర్‌రెడ్డి, ఇస్మాయిల్ మాజీ ఎంపిటిసి మధుకర్‌రెడ్డి, గ్రామ రైతులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

*ఖానాపూర్, ప్రభాతవార్త : తదల*



నిర్మల్ జిల్లా ఖానా పూర్ మండలంలోనఇ గోసంపల్లి గ్రామ పంచా యతీలో కుష్టువ్యాధి, ఫైలేరియా వ్యాధులపట్ల అవగాహన కార్య క్రమం నిర్వ హించారు. వ్యాది గ్రస్తులు తప్పక ప్రతీ ఒక్కరు తగిన మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టేకు గంగారాం, ఉప సర్పంచ్ కృష్ణవేణి ధర్మరాజు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సిహెచ్‌వో/ఎంఎల్‌హెచ్‌పి రాణి, ఆశా వర్కర్స్ లావణ్య, వేరోనిక, అంగన్‌వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

# ఎస్సీల వర్గీకరణ బిల్లుపై రేవంత్ రెడ్డి పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడడం లేదు

**-మాదిగలకు సమాధానం చెప్పాలి**

**-ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ చెన్నూరి సమ్మయ్య డిమాండ్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త




దేశంలో ఎస్సీల వర్గీకరణ కొరకు 29 సంవత్సరాలుగా పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పై టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి విమర్శలు చేయడం తగదని ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. గురువారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ చెన్నూరి సమ్మయ్య జిల్లా గౌరవ అధ్యక్షుడు దాసారపు ఎల్లయ్యతో కలిసి మాట్లాడారు. పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన రేవంత్ రెడ్డి మాదిగలపై సొల్లు కారుస్తూ మొసలి కీన్నరు కార్చారన్నారు. మాదిగల ఓట్లతోనే జెడ్పీటిసీగా, ఎమ్మెల్సీ ఎంపీగా తాను గెలిచానని రేవంత్ రెడ్డి చెబుతున్నారని ఆయన అన్నారు. కానీ ఎంపీగా ఎన్నికైన తర్వాత ఎస్సీ వర్గీకరణ పై పార్లమెంట్‌లో ఎందుకు మట్లాడడం లేదని ఆయన రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో మందకృష్ణకు ఉన్న సంబంధం ఏమిటి అని రేవంత్ రెడ్డి ప్రశ్నించడం సిగ్గుచేటన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి మాదిగల పట్ల చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టేందుకు కేంద్రం పై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పై మాట ఇచ్చి మోసం చేసిన సీఎం కేసీఆర్ వైఖరి పై ఎమ్మార్పీఎస్ యుద్ధభేరి ముగి సిందని ఈ విషయాన్ని టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇప్పటికైనా మేలుకొని పార్టీలకు ఊడిగం చేయడం మానుకొని ఎస్సీల వర్గీకరణ కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే ందుకు సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ పట్టణ ఇంచార్జీ కుషనపల్లి రాజలింగు, కన్నెపల్లి మండల ఇంచార్జీ గోగర్ల శేఖర్, టౌన్ కన్వీనర్లు రామకృష్ణ, రత్నం ఐలయ్య, తాండూరు మండల ఇంచార్జీ జిలకర శంకర్, ఎంఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ ఇడిగిరాల అరుణ్ కుమార్, నాయకులు ఆకునూరి రాజ్ కుమార్, బరిగెల రఘు, మూలకాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-ఆప్ మంచిర్యాల నియోజకర్గ కో-ఆర్డినేటర్ నయీమ్ పాషా**

నస్పూర్, ప్రభాతవార్త



నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో రైల్వే వంతెన నుండి జీయం కార్యాలయం వరకు అసంపూర్తిగా ఉన్న జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తి చేయడానికి అనుమతులు ఉండవని ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నయీమ్ పాషా అన్నారు. గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ రహదారి విస్తరణ పనులకు అటవీ శాఖ అనుమతులు లేకున్నా పనులు ప్రారంభించి, రోడ్డుకు ఇరువైపుల కందకాలు తీసి వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అనుమతులు లేకుండా పనులు ప్రారంభించిన గుతే దారుకు 2.5 కోట్ల రూపాయల ఫైన్ వేయవలసి ఉండగా అధి కారులు కేవలం 3లక్షల రూపా యల ఫైన్ మాత్రమే వేశారని తెలిపారు. రాష్ట్ర అటవీ, దేవాదాయ, న్యాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసి నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయక పోవడంతో ప్రమాదాలు జరుగ తున్నాయని, వెంటనే ఆటవీ శాఖ అనుమతులు వచ్చేలా చేసి ప్రమాదాలు నివారించాలని కోరినా పలితం లేదన్నారు. తక్షణమే ప్రజా ప్రతినిధులు, చొరవ తీసుకుని రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కె.రాజెందర్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, నస్పూర్ మండల కో ఆర్డినేటర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దేశభక్తిని నింపిన గాంధీ సినిమా

మంచిర్యాల, ప్రభాతవార్త



భారత్ స్వాతంత్ర్య దినోత్సవ ఆజాద్ కి అమృత్ ఉత్సవాల ముగింపు కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మహాత్మా గాంధీ సినిమా సందర్భంగా గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి సినిమా చూసి సందడి చేశారు. ఈ చలన చిత్రంలో స్వాతంత్ర్య గ్రామం, మహానీయులు పోరాటం, దేశాభక్తి, జలియానావాలాబాగ్ దురాగతం, స్వాతంత్ర సంగ్రామ చరిత్ర మొదలగు సంఘటనలపై అవగాహన పొందారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.యాదయ్య, మార్గదర్శనంలో బువారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చంద్ర విద్యార్థులు ఉపాధ్యాయులతో జిల్లా కేంద్రంలోని శ్రీనివాస టాకీస్‌లో ఉదయం 10.30 నుంచి 1.00గం వరకు గాంధీ సినిమాను చూసీ అబ్బురపడ్డారు. కార్యక్రమ ప్రత్యేక బాధ్యులు హెం.ఎం.జి హనుమండ్లతో కలిసి ఇంచార్జీ హెచ్.ఎం.ఏ వేణుగోపాన, గుండేటి యోగేశ్వర్, ఎం.వెంకటేశ్వర్లు, ఉదయ్, రేని రాజయ్య, ఇ.మహేష్ శ్రీనివాస వర్మ, హరిదాస్, రాజమౌళి, డి.సునీతా దేవి, భాగ్యలక్ష్మి తదితరులు విద్యార్థులకు మార్గదర్శనం చేసి మహాత్మా గాంధీ చలన చిత్రాన్ని చూపించి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు మదర్లాల్‌డింగ్ర వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన విద్యార్థులు

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలోని సింగరేణి హైస్కూల్లో స్వతంత్ర్య సమరయోధుడు మదర్లాల్‌డింగ్ర వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఎంతో మంది మహానుభావులు తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా మనకు స్వతంత్రం సిద్ధించడానికి ముఖ్య కారకులు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యుద్ధ వీరుడు రాజేష్ ప్యూహల్ రాణి ప్యూహల్ దంపతులు పాల్గొని మాట్లాడారు. మనకు స్వతంత్రం తెచ్చిన వారిలో ఒకరైన మదర్లాల్ డింగ్ర ఇతనోక గొప్ప స్వతంత్ర సమరయోధుని ఇతను పంజాబ్ రాష్ట్రానికి చెందిన గొప్ప వ్యక్తని వీరిది చాలా సంపన్నమైన కుటుంబమని వీరి కుటుంబంలో ఏడుగురు అన్నదమ్ములు. ఆ కాలంలోనే దేశ విదేశాలలో ఉన్నత విద్యలు అభ్యసించారని తెలిపారు. మదర్లాల్ డింగ్ర 18 సెప్టెంబర్ 1883 జన్మించి, 17 ఆగస్టు 1909 సంవత్సరంలో మరణించారని అన్నారు. మదర్లాల్ డింగ్ర స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని ఒక బ్రిటిష్ అధికారిని హతమార్చడం వల్ల వారు దానికి ప్రతీకారంగా అతి పిన్న వయసులోనే మదర్లాల్ డింగ్రను ఉరి తీసారని చెప్పుకొస్తూ దేశం ఒక గొప్ప మహోన్నతమైన వ్యక్తిని కోల్పోవడం జరిగిందని విచారణ వ్యక్తపరిచారు. ఈ రోజు వీరుని వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకొని నివాళులర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రావు, శ్రీనివాస్, సుధాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించాలి

**-సింగరేణి డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాకత సాధించాలని సింగరేణి డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) జి. వెంకటేశ్వర రెడ్డి అన్నారు. సింగరేణి డైరెక్టర్ (పిపి) జి.వెంకటేశ్వర రెడ్డి గురువారం శ్రీరాంపూర్ జనర్ మేనేజర్ బి.సంజీవ రెడ్డితో కలిసి శ్రీరాంపూర్ ఉపరితల గని పని ప్రదేశాలు, ఓసి కాంట్రాక్ట్ కంపెనీ క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్(పిపి) మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఉపరితల గని నిర్ధేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని ఉద్యోగులకు సూచించారు. ఓబీ కాంట్రాక్ట్ కంపెనీ రోజువారీ నిర్దేశిత లక్ష్యాన్ని ముందస్తు ప్రణాళికలతో చేరుకోవాలని, గత నెల వర్షాల కారణంగా వునుకబడిన ఉత్పత్తిని ఈ నెలలో సాధించాలని అన్నారు. కొత్త కాంట్రాక్ట్ కంపెనీ జివిఆర్ వారు ఓబీ ఉత్పత్తి పనులు త్వరగా ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.పురుషోత్తమ రెడ్డి, డీజీయం(సివిల్) శివ రావు, సర్వే అధికారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వరనయంలో పట్టణంలోని మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు సైబర్ మోసాలు ఉమెన్ సేఫ్టీ ట్రాఫీక్ రూల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు వేధింపులు ఉమెన్ సేఫ్టీ, షీ టీమ్స్ ఉపయోగం గురించి తెలిపారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై భవిష్యత్తు జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకొని పట్టదలతో కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించుకోవాలని చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు సిఐ సూచించారు. ఆన్‌లైన్ మోసాలై అడ్డుకట్ట వేయుట తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్లాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామాంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ట్రాఫీక్ రూల్స్‌పై రోడ్ సేఫ్టీలపై అవగాహన ఉండాలని,తల్లిదండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలకు సంబంధిత పత్రాలన్ని ఉంచుకోవాలని సూచించాలని తెలిపారుజ అదేవిధంగా చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సిఐతో పాటు మందమర్రి ఎస్సై చంద్రకుమార్, సిబ్బంది, టీచర్లు 450 మంది విద్యార్లులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు బీసీ నాయకుల నిరసన

**... బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి**

**కోట్నాక విజయ్‌కుమార్**

*వాంకిడి, (ప్రభాతవార్త) :*

వాంకిడి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపి నాయకులు నిరసన కార్యక్రమం చేశారు. బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టాలని గురువారం వాంకిడి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగింది. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తా అని చెప్పిన కేసిఆర్ మాటలు నమ్మి యావత్ నాలుగు కోట్ల రాష్ట్ర ప్రజలు కూడా తెలంగాణ రాష్ట్రం సాధించడంలో పూర్తి బాధ్యత వహించ ఉద్యమాలలో పాలుపంచుకున్నారు. కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తాడని అందరూ నమ్మి పలు ఉద్యమ కార్యచరణ చేసి రాస్తారోకోలు, ముట్టడిలు నిరసనలు తెలిపి రాష్ట్రాన్ని సాధించుకోండం జరిగిందని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నికల ముందు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తే



రాష్ట్రానికి కాపాలా కుక్కలాగా ఉంటానని మాట్లాడిన కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర వస్తే టీఆర్‌పార్టీని అధికారంలో తెస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని మాట్లాడిన కేసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా మారిపోయి తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి చేశ్వాడాని ప్రజలకు కేసిఆర్ చేసిన మోసాలను అవగాహన కల్పించాలని గురువారం ధర్నా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా నాయకులు, మండల నాయకులు, మూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళలు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*ఆసిఫాబాద్ రూరల్, (ప్రభాతవార్త) :*

కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనం ఆవరణలో గిరిజన ఆశ్రమ పాఠశాలల డైలీవేజ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు టేకం ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాసభలో పాల్గొని మాట్లాడారు. డైలీవేజ్ కార్మికులను ఔట్‌సోర్సింగ్ విధానంలోకి మార్చే ఆలోచనను విరమించుకోవాలని, పీఎంహెచ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్లకు జీవో నెం. 60 ప్రకారం వేతనాలు పెంచాలని, క్యాటరింగ్ విధానాన్ని (జీఓ నెం.527) రద్దు చేయాలని పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పని చేస్తున్న కార్మికుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన బడ్జెట్ కేటాయించాలని పలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



సీఐటియూ జిలాత్ల అధ్యక్షుడు అల్లూరి లోకేష్, ఎస్‌సీకేఎస్ సీఐటియూ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యాక్షులు అంబాల ఓదేలు, జిల్లా నాయకులు కృష్ణమాచారి, గిరిజన హాస్టల్ వర్కర్స్ జిల్లా ఉపాధ్యాక్షులు అరిగెల కోటయ్య, అన్ని మండలాల నాయకులు వర్కర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన రజక సంఘం నాయకులు

*కాగజ్‌నగర్, (ప్రభాతవార్త) :*



కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మార్కెట్ ఏరియా రజక సంఘం అధ్యక్షులు జంగలపల్లి రాజేష్ ఆధ్వర్యంలో గురువారం రజక సంఘం నాయకులు ఎమ్మెల్యే కోనేరు కోనప్పని మద్యాద పూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా మార్కెట్ ఏరియా రజక సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన జంగలపల్లి రాజేష్‌ను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 25 లక్షలతో రజక సంఘం కమ్యూనిటి హాల్ నిర్మాణం, మోడ్రన్ దోబీఘాట్ కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు రజక సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కవ్వాల్ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

*జన్నారం, (ప్రభాతవార్త)*

ఇటీవల కురిసిన వర్షాలకు అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున మండలంలోని ప్రతీ గ్రామంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే గురువారం నాడు జన్నారం మండలం కవ్వాల్ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. విద్యార్థినిలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా వారిలో 42 మందికి కండ్లకలక వ్యాధి ఉండగా వారిని ఐసోలేట్ చేసి కండ్ల చుక్కల మందులు పంపిణీ చేసి జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణ, సిహెచ్ఓ రమేష్, ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, సూపర్‌వైజర్ రాంబాబు, ఆశలేల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మీ సేవ సెంటర్ నిర్వహకులకు ఎమ్మార్వో ప్రత్యేక సమావేశం

*జన్నారం, (ప్రభాతవార్త)*



జన్నారం మండలంలోని అన్ని మీ సేవ సెంటర్ నిర్వాహకులకు తహసీల్దార్ ఆఫీసులో ఎమ్మార్వో వనజా రెడ్డి మీ సేవ నిర్వాహకులకు ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేయడం జరిగింది. వారికి కొన్ని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మీ సేం నుండి జారీ చేసిన సర్టిఫికేట్స్‌కు అధిక రుసుము వసూలు చేయరాదని అన్ని సర్టిఫికెట్ హార్డ్ కాపీలను కార్యాలయంలో సకాలంలో సమర్పించాలని ఆదేశించారు. ఎవరైనా కొత్త ఎలక్షన్ కార్డు కొరకు ఆన్‌లైన్‌లో అప్లై చేసినచో అట్టి దరఖాస్తు ఫారం అన్ని కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు.

# సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

*రామకృష్ణాపూర్, (ప్రభాతవార్త)*



పట్టణంలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు ఉమెన్, సైబర్ మోసాలు, ట్రాఫిక్ రూల్స్ పై మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి ఆధ్వరనయంలో అవగాహన సదస్సు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు ఉమెన్ సేఫ్టీ, షీ టీమ్స్ ఉపయోగం గురించి తెలిపారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై భవిష్యత్తు జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకోని పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలని చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు సూచించారు. ఆన్‌లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుట తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై అశోక్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కుమురంభీం ఆసిఫాబాద్ వార్త**

# ఓటర్ల 5కే రన్ ప్రోగ్రామ్‌ను విజయవంతం చేయండి

*సిర్పూర్ (టి), (ప్రభాతవార్త) :*



సిర్పూర్ (టి) మండల కేంద్రంలో ఈనెల 19 శనివారం రోజున ఉదయం 6 గంటలకు బస్టాండ్ సర్కిల్ నుండి రుద్రారం రైస్ మిల్ వరకు రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు సిర్పూర్ (టి) మండలంలో 18 సంవత్సరాల నుండి మొదలు అందరూ ఓటర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రతీ ఒక్కరు 5 కే రన్‌లో పాల్గొని ఐ ఓట్ ఫర్ ష్యూర్ అని ఓటింగ్‌పై అవగాహన కల్పించుటకై చేస్తున్న కార్యక్రమం అని కావున మండలంలోని ప్రతీ ఒక్క పౌరులు 5కే రన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని సిర్పూర్(టి) మండల తహసీల్దార్ భుక్యా లలిత కోరారు.

# పంచాయతీ అభివృద్ధికి కృషి

*ఆసిఫాబాద్ రూరల్, (ప్రభాతవార్త) :*



ఆసిఫాబాద్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈవో వంశీకృష్ణ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రం పొందిన గ్రామ పంచాయతీ ఈఓకు స్థానిక నాయకులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఈవోకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ ఆసిఫాబాద్‌లో నెలకొన్న సమస్యలను సకాలంలో పరిష్కరిస్తానని, అభివృద్ధికి ఎళ్లవేళలా కృషిచేస్తానని దీనికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అహ్మద్, బిన్ అబ్దుల్లా, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ నిసార్, ఉబెద్ బిన్ యహియా, ఎండి అహ్మద్, షబ్బీర్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల ఆకస్మీక తనిఖీ

*బెజ్జూర్, (ప్రభాతవార్త) :*



బెజ్జూర్ మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను గురువారం ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయి ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో పిల్లల అభ్యసన సామర్థ్యాలను ప్రశ్నల ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థులు సరైన సమాధానాలు ఇవ్వకపోవడంతో అసహనాన్ని వ్యక్తం చేశారు. తాను మళ్లీ వస్తానని అప్పుడైనా సరైన సమాధానాలు చెప్పాలని విద్యార్థులు చదువులో వెనుకబాటు సమంజసం కాదని అన్నారు. పాఠశాలలో పలు విషయాలకు సంబంధించిన పుస్తకాలు సరిపడా రాలేదని విద్యార్థులు తెలుపడంతో పుస్తకాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బాలికల పాఠశాలల్లో సాధ్యమైనంతవరకు మహిళా సిబ్బంది, నియమించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రైతుల సంక్షేమమే మా లక్ష్యం

**-రైతుబంధు అధ్యక్షులు గోక జీవన్‌రెడ్డి**
**-సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
చీకటిలోని కష్టాల నుంచి వెలుగులోని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని రైతుబంధు అధ్యక్షులు గోక జీవన్‌రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం రూ.99వేల వరకు రుణమాఫీ చేయడంపై మండల నాయకులు రైతులు హర్షద్వానాలతో సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ వెంకటేష్, స్థానిక సర్పంచ్ పోతారెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు



జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర్ రాజేశ్వర్, ఆశన్న, మల్లేష్, జావిద్ మహేష్, పొచ్చన్న, గజానంద్, సంతోష్, రాంకిషన్, లక్ష్మణ్, రాంబాయి, పల్లవి, రాజశేఖర్, నారాయణ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## ఎమ్మెల్యేను కలిసిన తహసీల్దార్ రాజ్‌మోహన్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



మండలానికి ఇటీవల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజ్ మోహణ్ గురువారం బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ శాసన సభ్యులు రాథోడ్ బాపురావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్, ఝురి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## మజిద్ భూములపై తహసీల్దార్‌కు వినతి

**బేల, ప్రభాతవార్త:**
మజిద్‌కి ఇచ్చిన ఇనాం భూములు అమ్మడానికి సదరు వ్యక్తి సిద్ధం కావడంతో ఆయనపై మజిద్ కమిటీ సభ్యులు ఫిర్యాదు చేస్తూ మండలంలోని స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా జామా మజిద్ కమిటీ అధ్యక్షులు షేకిల్ మాట్లాడారు. జామ జమిద్ సేవలు చేయడం కోసం అపట్లో ప్రభుత్వం ఖాజీలకు భూములను ఇనాం రూపంలో కేటాయించారు. ఇందులో



భాగంగానే బేల మండల కేంద్రంలో సర్వే నంబర్ 46లో 13 ఎకరాల 17 గుంటలు సవాబుద్దీనన్ ఖాజికి ప్రభుత్వం భూమిని కేటాయించింది. కానీ సదరు వ్యక్తి జామ మజిద్‌తో ఎలాంటి సేవలు పూజ కార్యక్రమానికి డబ్బులు వేచించడం లేదని ఆరోపించారు. ఇంతటితో అగకుండా ఏదైతే ఇనామ్ భూమిని ప్రభుత్వం అతనికి కేటాయించిందో, దానిన ఇతరులకు అమ్మడానికి సిద్ధపడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు జామ మజిద్‌కి కేటాయించిన భూమిని రక్షించాలని కోరుతూ బేల తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. లేని యెడల రాబోయే రోజుల్లో కమిటీ సభ్యులు అందరూ కలిసి ధర్నా, రాస్తారోకోలు చేపడుతామని హెచ్చరించారు.

## సహకార బ్యాంక్ ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**



సహకార సంఘం బ్యాంకు ద్వారా అందిస్తున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం బ్యాంక్ మేనేజర్ మెస్రం కోసేరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నాబార్డ్ సౌజన్యంతో వ్యవసాయ రుణాలతో పాటు ఆర్థిక అక్షరాస్యతపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులతో పాటు బంగారు అభరణాలపై తక్కువ వడ్డీతో రుణాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నాబార్డు ఎఫ్ఎల్సీ రాంరెడ్డి, సిబ్బంది సునీల్, ధరంసింగ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



మండలం కేంద్రంలోని సెంట్రింగ్ పని చేస్తూ ఉండగా సెంట్రింగ్‌పై నుంచి పడ్డ రామారావు మేస్త్రిని గిరిజన లంబాడీల ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మహేందర్ జాదవ్ పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం పని చేస్తుండగా సెంట్రింగ్ మీది నుంచి కాలుజారి పడి చేతులు విరిగిపోవడం జరిగింది. ఈయన వెంట ఎంపీటీసీ అల్లూరి గంగమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, లైవ్ మండల ఇన్‌చార్జి పాండు ఉన్నారు.

## బాధిత కుటుంబం పట్ల మాదిగల సమస్యలను పట్టించుకోని జిల్లా కలెక్టర్

**-ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
బాధిత కుటుంబం పట్ల మాదిగల సమస్యలను జిల్లా కలెక్టర్ పట్టించుకోవడం లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఆయన మాట్లాడారు. జైనథ్ మండలంలోని పూసాయి గ్రామంలో నడుపుతున్న పరిపాలన అధికారి ఎలాంటి సహాయం పునరవాసం కల్పించలేదన్నారు. ఎందుకోసమో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బరుకుంట సుభాష్ మాదిగ, జిల్లా నాయకులు చిట్టి రవి మాదిగ, జన్నారపు సాయి మాదిగ పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలి

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
పశువులకు వ్యాధులు సోకకుండా ఉండేందుకు ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని ఎంపీపీ పోటే శోభాబాయి వెటర్నరీ డాక్టర్లకు సూచించారు. గురువారం మండలంలోని అందునాయక్‌తండాలో వెటర్నరీ డాక్టర్లు పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా నివారణ టీకాలతో పాటు నట్టల నివారణ మందులు వేశారు. ఈసందర్భంగా ఎంపీపీ పోటే శోభాబాయి మాట్లాడారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో గల పశువులకు టీకాలు వేయించాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోరెంగ గాంధారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిషన్, డాక్టర్ రమేశ్ రాథోడ్, వెటర్నరీ అసిస్టెంట్లు ఆత్రం రాందాస్, జాదవ్ హిరాలాల్, విజయ డైరీ సూపర్‌వైజర్ అనిల్, మీరాబాయి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల గురించి అవగాహన

**-మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నయనతా**



**జైనథ్, ప్రభాతవార్త:**
జైనథ్ మండలంలోని ఆకుర్ల గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. 65 మందికి పరీక్షలు చేసి మెడిసిన్స్ ఇవ్వడం జరిగింది. సీజనల్ వ్యాధుల గురించి, కండ్ల కలక గురించి అవగాహన కల్పించడం జరిగింది. వర్షాకాలంలో చాలా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విన్నవించడం జరిగింది. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నయనతా, గ్రామ సర్పంచ్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని తేజాపూర్ గ్రామ పంచాయతీని గురువారం జిల్లా పంచాయతీ అధికారి, మండల పంచాయతీ అధికారి సందర్శించారు. ఇందులో భాగంగా ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, నర్సరీ, చెత్త నిల్వ కేంద్రం, స్మశాన వాటిక సందర్శించారు. గ్రామంలోని వీధులలో తిరిగి ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ రికార్డ్సు పరిశీలించారు. తేజాపూర్ గ్రామంలో గ్రీన్ విలేజ్‌లో భాగంగా రుప్ టాప్ ఉన్న ప్రతి ఇంటిపై సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఆదా చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ శోభన, పంచాయతీ కార్యదర్శి ఠాకూర్ సునీల్‌సింగ్, అసిస్టెంట్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి పేదవాడికి న్యాయం చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం**

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి పేదవాడికి న్యాయం జరగాలని గృహలక్ష్మి పథకం సక్రమంగా అందేవిధంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, డిప్యూటీ తహసీల్దార్ రమేశ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మండలంలోని ప్రతి పేదవాడికి సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సోన్ కాంబ్లే జితేందర్, సామాజిక కార్యకర్త సోన్ కాంబ్లే బాబా సాహెబ్ పాల్గొన్నారు.



## ద్యార్థుల్లో అభ్యాస సామర్ధ్యాలను పెంచండి

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌పాయ్**

**ఉట్నూర్, ప్రభాతవార్త:**



విద్యార్థులలో అభ్యాస సామర్ధ్యాలను పెంచాలని ఐటీడీఏ పీఓ చాహత్‌బాజ్ పాయ్ అన్నారు. గురువారం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని సలుగపెల్లి, సోమిని, కుంటలమనేపల్లి గిరిజన బాల, బాలికల ఆశ్రమ పాఠశాలలు, సుశ్మీర్ ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్‌లో సరుకుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజన వివరాలను సిబ్బందిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన బి. సుప్రియ

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



ఆదిలాబాద్ జిల్లా సాఫ్ట్‌బాల్ జాతీయ స్థాయి క్రీడాకారిని బి. సుప్రియ ఇటీవల వెలువడినటువంటి కేజీబీవీ టీచర్స్ ఫలితాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఆదిలాబాద్ జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఈసందర్బంగా జిల్లా సాఫ్ట్‌బాల్ ప్రెసిడెంట్ జాదవ్ అనిల్, ప్రధాన కార్యదర్శిసీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

# బయటపడ్డ వేంకటేశ్వరస్వామి విగ్రహం

**అయోధ్యాపురంలో గుడి నిర్మాణం**

**గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త**

గ్రామ శివారులోని ఓ పురాతన ఆలయం ఉన్న స్థలాన్ని శు భ్రం చేస్తున్న క్రమంలో వేంకటేశ్వరస్వామి విగ్రహం బయట పడిన సంఘటన మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో గురువారం జరిగింది. దీంతో వెంటనే గ్రామస్తులు ఆ విగ్రహాన్ని శుభ్రం చేసి పసుపు కుంకుమలు చల్లి, పూలమాలలు వేసి పూజలు జరిపారు. అప్పటికే ఆ గ్రామంలో వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలన్న సంకల్పంతో గ్రామస్తులు విరాళా సేకరణ కూడా చేసారు. కాగా గురువారం గ్రామంలో గతంలో శిథిలమై పోయిన పురాతన ఆలయ స్థలాన్ని డోజర్లతో శుభ్రం చేస్తున్న క్రమంలో వేంకటేశ్వరస్వామి విగ్రహం బయటపడినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాంచాలనే ప్రయత్నం ఒకవైపు కొనసాగుతుండగానే మరోవైపు అనూహ్యంగా ఆ స్వామి విగ్రహమే లభ్యం కావడం గ్రామస్తులను ఆనందాశ్చర్యాలకు గురిచేసింది. గ్రామస్తులు వెంటనే ఈ విశయాన్ని ఎండోమెంట్ అధికారులకు సమాచారమివ్వడంతో అదేరోజు ఆశాఖ ఇడి గ్రామాన్ని సందర్శించి విగ్రహాన్ని పరిశీలించారు. అదేవిధంగా గ్రామస్తులు వేంకటేశ్వరస్వామి గుడి నిర్మించేందుకు సేకరించి ఉంచిన స్థలాన్ని కూడా పరిశీలించి పలు సూచనలు చేసారు. లభ్యమైన విగ్రహానికి ఈనెల 19న పెద్దెత్తున అభిషక, పూజా కార్యక్రమాలు



నిర్వహించేందుకు గ్రామస్తులు నిర్ణయించారు. ఎండోమెంట్ అధికారి ఆలయ స్థల పరిశీలన చేపట్టిన కార్య క్రమంలో గ్రామపెద్దలు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, కంకటి ఉప్పలయ్య, వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ తులసీరాం తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు జెడ్పీ చైర్మన్ పరామర్శ

**కొత్తగూడ ఆగస్టు 17 ప్రభాతవార్త**

కొత్తగూడ మండలంలోని గుంజేడుకు చెందిన చిరబోయిన శ్రీరాములు గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ములుగు జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి గుంజేడు గ్రామానికి చేరుకొని శ్రీరాములు మృత దేహానికి పూలమాలు వేసి నివాళ్ళు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ పార్టీ మీకు



అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మండల పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, అధికార ప్రతినిధి నెహ్రూనాయక్, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఈసం స్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన సతీష్‌గౌడ్

**గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త**



టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ పరిస్థితిపై పిసిసి అధ్యక్షుడు మాట్లాడినట్లు సతీష్‌గౌడ్ తెలిపారు. కాగా నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని ఇక్కడ ఈసారి గెలుపు కాంగ్రెస్‌దేనిని ఆయనకు వివరించినట్లు సతీష్‌గౌడ్ తెలిపారు.

## ఎన్నికల సమరానికి కాంగ్రెస్ శ్రీకారం

**-నేడు ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు**

**(పరకాల-ప్రభాతవార్త)**



పరకాల సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమరానికి శంఖారావం పూరించడానికి శుక్రవారం శ్రీకారం చుట్టనుంది. ఈ మేరకు పరకాల మండలంలోని మల్లక్కపేట శివారులో గల శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రచార రథానికి పూజలు నిర్వహించనున్నారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఎన్నికల సమరానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో ప్రచారం చేపట్టనున్నట్లు ఆ పార్టీ వర్గీయులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హస్తం.. పేదల నేస్తం అంటూ ఎన్నికల ప్రచారంలో మేనిఫెస్టోను ఓటర్లకు తెలియనుందని పరకాల సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ప్రధానంగా మహిళల ఓట్ల కోసం ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500లకే వంట గ్యాస్, అలాగే అన్ని రకాల పింఛనులను రూ.4 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ భృతి రూ.3 వేల నుంచి 4 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సేద్యానికి 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ , రైతుబంధు ఎకరానికి రూ.15 వేలు, ఇల్లు లేని నిరుపేదలకు రూ.5 లక్షల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు మేనిఫెస్టోలో రూపొందించినట్లు ఈ మేరకు ప్రచార రథంపై వివరించినట్లు కంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రచార రథం పూజా కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొననున్నారని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మదన్‌కుమార్



**నల్లబెల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త**

మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన దేగల శ్రీనివాస్, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆ కుటుంబాన్ని బహుజన ఐక్యవేదిక నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కాకతీయ యూనివర్సిటి పాలకమండలి సభ్యులు గుండాల మదన్‌కుమార్ పరామర్శించాడంతో పాటు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరితో పాటు మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన ఎద్దు రాజయ్య ఎద్దు కుమార్‌లు ఇటీవల మృతిచెండడంతో వారి కుటుంబాన్ని సైతం పరామర్శించడంతో పాటు ప్రగాడ సానుభూతిని తెలియజేసి సహాయం అందించారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ మామిండ్ల మోహన్‌రెడ్డి, దామ సాంబయ్య, గుండాల శ్రీశైలం, నర్సింగం, విజయ్, యాకుబ్ తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు బిజెపి శ్రేణుల ఆందోళన

**చెన్నారావుపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త**



స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు బిజెపి శ్రేణులు గురువారం ఆందోళన చేపట్టారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజూరిలో ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉచిత పథకాలు గుర్తుకు వస్తున్నాయన్నారు. 9 సంవత్సరాల్లో మంజూరి కాని ఇండ్లు ఇప్పుడు ఎలా మంజూరి అవుతాయన్నారు. ప్రభుత్వం చేప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదన్నారు. ఇచ్చిన మాటలకు కట్టుబడి హామీలన్ని నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య, నర్సింహస్వామి, అమృనాయక్, రమేష్, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధుల పై అవగాహన కార్యక్రమం



**నస్పూర్, ప్రభాతవార్త**

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-6గనిపై గురువారం ఉద్యోగులకు దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, రక్తపోటు లక్షణాలు, నివారణ చర్యలపై శ్రీరాంపూర్ ఏరియా వైద్యాధికారి పి.లోకనాత్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్య సిబ్బంది ఉద్యోగులకు మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పి.లోకనాత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. మధుమేహం, రక్తపోటు రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు వివరించారు. గన ఇమేనేజర్ తిరుపతి మాట్లాడుతూ వైద్యుల సూచనలు పాటించాలని, మద్యపానం, ధూమాపానానికి దూరంగా ఉండాలని మాంసాహారం తగ్గించి కూరగాయలు, ఆకుకూరాలు, పండ్లు తీసుకోవాలని, మన ఆరోగ్యం మన చేతిలో ఉందనే విషయం గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికిరి కాదాసి శ్రీనివాస్, వెంటిలేషన్ ఆఫీసర్ ఆర్ రాంనర్సయ్య, ఫిట్ ఇంజనీర్ శ్యాంకుమార్, సర్వే ఆఫీసర్ ఎస్‌పి వర్మ, ఇంజనీర్ మహేష్, ఆఫీస్ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో షాదీఖానాకు 50లక్షలు మంజూరు

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డు షాంషీర్ నగర్‌లో గల షాదీఖానీ భూమి రాను రాను కబ్జాకు గురేవుతుందని నిర్మాణానికి నిధులు కేటాయించాలని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు వినతి పత్రం అందించగా ఎమ్మెల్యే చిన్నయ్య వెంటనే స్పందించి షాదీఖానాకు 50లక్షలు మంజూరు అయినాయి త్వరలో పనులు ప్రారంభం చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్ ముస్లీం మైనారీటి వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అన్వర్ ఖాన్, యం.డి మునీర్, పట్టణ అధ్యక్షులు రసూల్ షరీఫ్, గౌస్ ఏ అజాం మస్జీదన అధ్యక్షులు ఆప్జాల్ బాబా, యూత్ అధ్యక్షులు ఫెరోజ్‌ఖాన్, యం.డి ఆజ్గార్, యండి అలీ తదితరులు పాల్గొన్నారు.

## గృహహింస కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్ష

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

గృహహింస కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్ష మూడువేల రూపాయల జరిమానా విధిస్తూ బెల్లంపల్లి జుడిషియల్ ఫస్ట్ క్లాస్ జడ్జి ఎన్ ముఖేష్ తీర్పు ప్రకటించినట్లు గురువారం బెల్లంపల్లి టూటౌన్ ఎస్ఐ ఎన్ రవికుమార్ తెలిపారు. 2011 సంవత్సరంలో స్థానిక సుభాష్ నగర్ బస్తీకి చెందిన సమీనా తన భర్త ఎండి ముస్తఫా పాషా తనను శారీరకంగా మానసికంగా వేధిస్తున్నాడని, అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అప్పటి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ జక్క రవీందర్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కేసులో అట్టి సాక్షులను కోర్టు పీసీ మహ్మద్ రహీముద్దీన్ పోలీస్ కానిస్టేబుల్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్‌కుమార్ 6గురు సాక్షులను ప్రాసిక్యూషన్ తరుపున తమ వాదనలు కోర్టులో వినిపించినట్లు ఎస్ఐ తెలిపారు. జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్ ముఖేష్ నేరం రుజువు అయినందున నేరస్థునికి (ఎండి ముస్తఫా పాషా)కకు ఒక సంవ్సరం సాధారణ జైలుశిక్ష 3వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# బాల పురస్కార్ -2024 కొరకు దరఖాస్తు స్వీకరణ

**-జిల్లా సంక్షేమశాఖ అధికారి కె.చిన్నయ్య**

నస్పూర్, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2024 కొరకు అర్హత గల బాలబాలికల నుంచి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి, కె.చిన్నయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం ధైర్యసాహసాలు, ఆటలు, సంఘసేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, ఆర్ట్స్ అండ్ కల్చర్, ఇతర రంగాలలో ఆవిష్కరణలు చేసి జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు అందించే ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఈ మేరకు నామినేషన్లు ఆన్ లైన్‌లో ఈ నెల 31వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. 18సం॥ లలోపు



వయస్సు ఉన్న బాల బాలికలు గత రెండు సంవత్సరాలలో వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచన వారు దరఖాస్తు చేసుకోవచ్చని అత్యవసర సమయాల్లో ధైర్య సాహసాలు ప్రదర్శించిన బాలలకు చైల్డ్ బ్రేవరీ అవార్డు ఇతర రంగాలలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన బాలలకు చైల్డ్ ఎక్సలెన్స్ అవార్డు అందించడం జరుగు తుందని తెలిపారు. ఆన్ లైన్‌లో సమర్పించిన దరఖాస్తు ప్రతి, డాక్యుమెంట్ల జిరాక్స్ ప్రతులను జత చేసి జిల్లా కేంద్రంలోని జిల్లా సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో గడువు తేదీలోగా అందించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాలకు 9441506519లో సంప్రదించవచ్చని తెలిపారు.

# పలు అభివృద్ధి పనుల కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కన్నెపల్లి, ప్రభాతవార్త

కన్నెపల్లి మండలం టేకులపల్లి గ్రామ పంచాయతీకి పది లక్షల రూపాయల సీసీ రోడ్డు నిర్మాణం, కన్నెపల్లి మండల కేంద్రంలో 35లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేసిన నియోజవకర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అనంతరం కన్నెపల్లి రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేసి మండలంలో జాజ్జర్వెల్లి గ్రామంలో సుమారు 19మందికి ఇండ్ల పట్టాలను ఒక సీం సహాయ నిధి చెక్కును , ఒక షాధీముబారక్ చెక్కును లబ్దిదారులకు అందజేశారు. అర్హులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మెల్యే చిన్నయ్య, మాట్లాడుతూ పేదప్రజల పెన్నిధి రైతు బంధువుడు, తెలంగాణ వచ్చాకే మారుమూల పల్లెలో కూడా అభివృద్ధి జరుగుతుందని, మండలంలో అందరూ కలిసి కట్టుగా పని చేసి మళ్లీ మన తెలంగాణలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా, జెడ్పీటీసీ సత్య నారాయణ, ఎంపీటీసీ భారతి సంతోష్, లతశ్రీ-శంకర్, సర్పంచ్ సురేఖ, ఉపసర్పంచ్ గడ్డల వెంకటేశ్వర్లు,అశోక్ గౌడ, రైతు సమన్వయ సమితి అధ్య క్షులు రామరావు, మండల పార్టీ అధ్యక్షులు రంగారవు, నియో జకవర్గ యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలుపాల్గొన్నారు.

# సాహిత్య సామ్రాట్ అన్నబావుసాటేకు భారతరత్న ఇవ్వాలి

**- ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి**

ముధోల్, ప్రభాతవార్త :

తానూర్ మండల కేంద్రంలో ప్రముఖ కవి, రచయిత, సాహిత్య రత్న లోక్ షాహిర్ అన్నబావు సాటే జయంతి వేడుకల్లో ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నబావు సాటే, డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని అన్నబావు సాటే విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. అన్నబావుసాటే గొప్పతనాన్ని గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ మహా రాష్ట్రలోని వాటేగావ్‌లో అన్నబావు సాటే 103వ జయంతి వేడుకల్లో పాల్గొని అన్నబావుసాటేకు భారతరత్న ఇవ్వాలని ప్రధానమంత్రికి లేక రాయడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ వాటేగావ్‌కు వెళ్లడంతో ఆ గ్రామం దేశ ప్రజలందరికీ తెలి సిందని గుర్తుచేశారు. రష్యా లాంటి పెద్దదేశమే అన్నబావు సాటేని గుర్తించిందని ఎమ్మెల్యే అన్నారు. అన్న బావుసాటే గొంతెత్తి పోరాడారని అన్నారు. పీడిత ప్రజల తరపున అన్నబావు సాటే బాసటగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రకాంత్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ పోతారెడ్డి, పీఎసిఎస్ చైర్మెన్ నారాయణరావు పటేల్, కో ఆప్షన్ సభ్యులు గోవింద్‌రావు పటేల్,



తానూర్ సర్పంచ్ విఠల్, మాజీ జడ్పిటిసి అన్న బావు సాటే కమిటి అద్యక్షులు ఉత్తంభాలేరావు, మార్కెట్ కమిటి డైరెక్టర్ దిగంబర్ పటేల్, మాధవరావు పటేల్, దేశ్‌పాండే, పీరాజీ, విలాస్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఈ రోజు జిల్లా పోలీస్ అధికారులతో నెల వారి నేర సమీక్షా సమవేశాన్ని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఐపీఎస్ నిర్వ హించారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి, ఏ ఏ అంశాలు కోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు.





ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, పూర్తి పారదర్శకంగా కేసులు ఇన్వెస్టిగేషన్ చేయాలని, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు త్రపీ విషయాన్ని కూలంకుషంగా పరిశోదన చేసి ఫైనల్ చేయాలని, ఫోక్సో గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, ప్రతీ అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్ స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలో ఆయా గ్రామాల విపిఓలు పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రోయాక్టిక్ పోలీసింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నేర పరిశోధనలో పలు కేసుల విషయాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్ఐ వెంకటేష్, కోర్టు పీఎస్ సిర్పూర్ (టి)లను జిల్లా ఎస్పి క్యాష్ రివార్డు అందించి అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, ఆసిఫాబాద్ డీఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, ఎస్‌బి సీఐ రాణా ప్రతాప్, డీసిఆర్‌బి సీఐ రమేష్, సీసీఎస్ సీఐ ముత్యం రాజు, జిల్లా సీఐలు, ఎస్ఐలు, డీపీఓ ఎఓ శ్రీనివాస్‌రెడ్డి , సిబ్బంది, ఐటికోర్, డీసిఆర్‌బి సిబ్బంది పాల్గొన్నారు.

## 2వ రోజు సమ్మెలో భాగంగా
# మోకాళ్ళపై కూర్చొని నిరసన

**-కాంట్రాక్ట్ ఎఎన్ఎంల పట్ల ప్రభుత్వ విధానం నశించాలి**

**-సమ్మె పై రాష్ట్ర వైద్య-ఆరోగ్య శాఖ మంత్రి స్పందించాలి**

మంచిర్యాల, ప్రభాతవార్త




తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయు) ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని సమ్మె 2వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంట్రాక్ట్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేస్తామని చెప్పి సం॥లు గడుస్తున్న ఇంకా ప్రభుత్వం కాంట్రాక్ట్ వ్యవస్థను రెగ్యూలర్ చేయకుండా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను శ్రమ దోపిడికి గురిచేస్తుంది. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న అన్ని రకాల కాంట్రాక్ట్ ఎఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలి. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుంపల రంజిత్ కుమార్ జిల్లా గౌరవ అధ్యక్షులు(సీఐటీయు) పద్మ జిల్లా అధ్యక్షులు, మంజుల జిల్లా కార్యదర్శి, తులసి, రమ, సరిత, సత్యవతి, రాజేశ్వరి, విజయ పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాలను
# సమిష్టి కృషి అధిగమించాలి

మందమర్రి, ప్రభాతవార్త



గురువారం జీయం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియోకాన్ఫరెన్స్‌లో డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థ నిర్ధేవించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితో అధిగమించాలని వారు తెలియజేశారు. అదేవిధంగా కేకే ఓసి శాంతిఖని, కాసిపేట 1ఏ టన్నెల్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టల గురించి చర్చించారు. రైల్వే సైడింగ్ పనుల పురోగతి గురించి అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈసమావేశంలో ఎస్ఓటుజీయం రాజేశ్వర్ రెడ్డి, ఆర్కేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, శాంతిఖని ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయ్ కుమార్, సివిల్ డిజియం శ్రీనివాసులు ఏజియం ఈ.అండ్.ఎం నాగరాజు, ఐఈడి, డిజీయం రాజన్న ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కజ్జర్ల గ్రామంలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని కజ్జర్ల గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పర్యటించారు. ముందుగా నూతనంగా నిర్మిస్తున్న శబరి మాత ఆశ్రమ పనులను పరిశీ లించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న లెప్రసి కేస్ డిటెక్షన్ కాంపెయిన్ సర్వేలో బోథ్ పాల్గొని పరిశీలించారు. స్థానిక గ్రామ ఉప సర్పంచ్ ప్రశాంత్ తండ్రి ఇటీవల మరణించడంతో వల్ల కుటుంబాన్ని పరామర్శించారు. వీరి వెంట బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.